సూర్య

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

సోమవారం19 ఫిబ్రవరి 2024 పేజీలు 8


# గ్రామ రెవెన్యూ అధికారులకు ఎన్నికల నిబంధనలు వర్తించవా ..!?

- విడవలూరు మండలంలో 15 ఏళ్లుగా తిష్ట వేసిన వీఆర్వోలు
- ఇక్కడ అధికారుల పాత్రనిల్.. వారు చెప్పిందే వేదం
- రాజకీయ నాయకుల అండదండలతో చెలరేగిపోతున్న వైనం
- ఓటర్లను ప్రభావితం చేయడంలో.. వారికి వారే సాటి
- ఇకనైనా జిల్లా యంత్రాంగం కళ్ళు తెరిచేనా..!!



**విడవలూరు, మేజర్ న్యూస్** జిల్లాస్థాయి అధికారులకు పట్టణాలపై ఉండే శ్రద్ధ.. గ్రామాలపై ఉండదు.. ఎందుకంటే.. ఎక్కువ రోజులు ఉండరు కాబట్టి.. ప్రతిదానికి క్రింది స్థాయి అధికారులపై ఆధారపడి ఉండడంతో దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు గ్రామ రెవెన్యూ అధికారులు.. నేనే రాజు.. నేనే మంత్రి అన్న రీతిలో చెలరేగిపోతున్నారు. గ్రామాల్లో ఏ ఒక్క చిన్న సమస్య ఉన్న.. ముందుగా వారి దగ్గరికే వెళ్ళాలి, ఒకవేళ పైఅధికారుల వద్దకు వెళ్లినా.. ఫలితం ఉండదు.. ఎందుకంటే గ్రామ రెవెన్యూ అధికారి ఏది చెబితే అదే నిజం అని ఆ అధికారులు భావిస్తారు. ఫలితంగా నిరుపేదలకు న్యాయం జరగడం లేదు.. రోజులు తరబడి రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయి.. ఇక న్యాయం జరగదని భావించి వెళ్లడం మానేస్తున్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి కుప్పల తెప్పలుగా వస్తున్న.. అర్జీలే దీనికి నిదర్శనం.. మరి ప్రభుత్వ లక్ష్యాలు ఎప్పటికీ నెరవేరాలి..!?

**- గ్రామ రెవెన్యూ అధికారులకు ఎన్నికల నిబంధనలు వర్తించవా..?**

ఎన్నికల విధులకు కేవలం మండల తహసిల్దార్, ఆర్.ఐ లకు మాత్రమే వర్తిస్తాయా.. వీఆర్వోలకు వర్తించవా అన్న ప్రశ్న ప్రతి ఒక్కరిలో తలెత్తుతోంది. ఒక్కొక్క మండలంలో ఏళ్ల తరబడి వీఆర్వోలు తిష్ట వేస్తున్నారు. వీరిపై ఉన్నతాధికారులు దృష్టి సారించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలోని విడవలూరు మండలంలో కొందరు వీఆర్వోలు గత 15 ఏళ్లుగా పాతుకు పోయారు. వీరిలో సుబ్బయ్య, నరసయ్య, నిఖిల్, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు

మిగతా 2లో

## మాజీ మంత్రి నారాయణను కలిసిన బీసీ సమన్వయకమిటీ నేతలు

- బీసీలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చిన మాజీ మంత్రి డాక్టర్ నారాయణ.



**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరులో మాజీ మంత్రి, నగర నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ పొంగూరు నారాయణను ఆదివారం బీసీ సమన్వయకమిటీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారాయణకు బీసీ సమన్వయకమిటీ నేతలు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. రానున్న ఎన్నికల్లో బీసీ సమన్వయకమిటీ తరపున నారాయణకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. పలు అంశాలపై చర్చించారు. బీసీలకు రాజకీయపరంగా జరుగుతున్న అన్యాయంపై మాట్లాడారు. బీసీలకు అండగా టీడీపీ ప్రభుత్వం ఉంటుందని నారాయణ భరోసా ఇచ్చారు. బీసీ సమన్వయకమిటీ నేతలకు

మిగతా 2లో

## వాలంటీర్ల సేవాదృక్పధానికి వందనం-ఎంపీ ఆదాల

- గౌరవ వేతనంతో నిస్వార్థ సేవ చేయడం అభినందనీయం
- ప్రతి వాలంటీర్ కుటుంబానికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నాను
- 26 ,27 ,28, 29, 30, 31 డివిజన్ల వాలంటీర్లకు ఘనసత్కారం
- సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర పురస్కారాలతో సన్మానం



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్....** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా నిస్వార్థంతో ప్రజాసేవ చేస్తున్న వాలంటీర్ల సేవాదృక్పధానికి వందనం- అభివందనం అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆదివారం నెల్లూరు నగరంలోని పరమేశ్వరి కళ్యాణ మండపంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 26, 27, 28, 29, 30, 31 మున్సిపల్ కార్పొరేషన్

మిగతా 2లో

## సురక్షిత మంచినీరు కరువాయే.. నేల బావి నీరే శరణమాయే

**దొరవారిసత్రం (సూర్య) మేజర్ న్యూస్:**-రాతి యుగం పోయి.. రాకెట్ యుగం వచ్చింది. భూగర్భ జలాల వినియోగంలో సాంకేతికత పెరిగింది. ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. వందల మీటర్ల క్రింది దాగి ఉన్న భూగర్భ జలం వెలికి తీసి వినియోగించుకుంటుంటే,పలు గ్రామ ల ప్రజలు నేటికీ సురక్షిత తాగునీరు పొందలేక కలుషిత నీటిని సేవించి పలు రోగాల బారిన పడే పరిస్థితికి చేరువవుతున్నారు.ఇందుకు నిదర్శనంగా తిరుపతి జిల్లా, దొరవారిసత్రం మండలంలోని కొత్తపల్లి గ్రామ ప్రజలు తాగునీటి కష్టాలను ఎదుర్కొంటున్నారు. ఆ గ్రామ ప్రజల దాహార్తి తీర్చే నీటి పథకం నిద్రావస్థలోకి చేరుకుంది. దీంతో ఆ గ్రామ ప్రజల మంచినీటి అవసరాలకు పూర్వీకులు తవ్వించిన నేల బావుల కలుషిత నీటిని వడబోసి వినియోగించుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని ఓపోతున్నారు. ఆ గ్రామ నలుమూలలో ఉన్న బావి నీటిని వాడుకోవడంతో పలు రకాల వ్యాధులకు గురికావాల్సి వస్తోందని ఆ



గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. నిరుపయోగంగా ఉన్న బావుల్లో నీటి స్వచ్ఛత లేదు, పలు రకాల వ్యర్థాలు, పాములు, కప్పలు కూడా ఆ బావిలో ఉన్న, ఏ

మిగతా 2లో

# వాలంటీర్ల సేవాదృక్పధానికి వందనం-ఎంపీ ఆదాల

డివిజన్లలోని సచివాలయాల్లో పనిచేస్తున్న వాలంటీర్లకు వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర వంటి సేవ పురస్కారాలను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అందించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న విధానానికి తోడుగా, సీఎం జగనన్న ఆశయసాధనను నెరవేర్చే క్రమంలో గౌరవ వేతనంతో నిస్వార్ధంగా ప్రజా సేవ చేస్తున్న వాలంటీర్లకు, అందుకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్న వారి కుటుంబ సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ప్రజాసేవ చేసే అవకాశం చాలా తక్కువ మందికి మాత్రమే వస్తుందని, ఇప్పుడు ఆ అవకాశం సీఎం జగన్మోహన్ రెడ్డి ద్వారా ప్రజాసేవ చేస్తున్న వాలంటీర్లకు వచ్చిందని ఆ అవకాశాన్ని వాలంటీర్లు చక్కగా వినియోగించుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలను సాధించే దిశగా ప్రజలకు సేవ చేయడం ప్రశంసనీయమని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మీరు చేస్తున్న నిస్వార్ధ ప్రజాసేవకు భవిష్యత్తులో గొప్ప మేలు జరిగే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచిస్తున్నారని కార్యక్రమానికి హాజరైన వాలంటీర్లను ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నెల్లూరు నగర వైసిపి అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ సిహెచ్ హరిబాబు యాదవ్, 26వ డివిజన్ ఇన్చార్జ్ పుల్లూరు చంద్రమౌళి, మల్లిబోయిన వెంకటేశ్వర్ల యాదవ్, 27వ డివిజన్ నాయకులు ఏ వినోద్ కుమార్ రెడ్డి, 28వ డివిజన్



ఇన్చార్జ్ నెల్లూరు మదన్ మోహన్ రెడ్డి, 29వ డివిజన్ కార్పొరేటర్ షేక్ సత్తార్, జెస్సీఎస్ కన్వీనర్ కొండా సాయి రెడ్డి, 30 డివిజన్ నాయకులు తురక సూరిబాబు, ముత్తంగి రామయ్య, 31 వ డివిజన్ ఇన్చార్జ్ చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, ఐరెడ్డి సుబ్బారెడ్డి, టీవీఎస్ కమల్, కో- ఆప్షన్ సభ్యులు సయ్యద్ మొబినా, ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మోయుళ్ల గౌరీ అధ్యక్షత వహించారు. జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ సూరిబాబు, పీ. పద్మజ యాదవ్, భార్గవిరెడ్డి, కామాక్షమ్మ, హరితరెడ్డి, నాయబ్ రసూల్, తదితరుల తోపాటు ఆయా డివిజన్ల వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వార్డు సచివాలయాల సిబ్బంది, పురస్కారాల గ్రహీతలైన వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత మంచినీరు కరువాయే..

# నేల బావి నీరే శరణమాయే



ప్రత్యామ్నాయం లేక వాటినే వినియోగించుకోవాల్సి వస్తుందని అంటున్నారు. ఈ సమస్య పరిష్కరించాల్సిన గ్రామ పంచాయితీ పాలకులు, మండల పరిధిలో ఉన్న ఆర్డబ్ల్యూఎస్ అధికారులుఏమాత్రం స్పందించక, సమస్యను పరిష్కరించక గాలికి వదిలేయడంతో కలుషిత నీటిని వినియోగం, తాగునీరుగా ఉపయోగించక తప్పడం లేదని ఆవేదన చెందుతున్నారు. వేసవి తీవ్రత నేడే కనిపిస్తోంది. రాబోవు రెండు మాసాల్లో నీటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోంది. అధికారులు ఆయా గ్రామాల్లో పర్యటించి ప్రజలు



ఎదుర్కొంటున్న నీటి సమస్యలను పరిష్కరించక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. గ్రామ ప్రజలు ఈ నీటిని తాగునీరుగా సేవిస్తే టైఫాయిడ్, డయేరియా, అతిసారా, జిగట విరోచనాలు వంటి వ్యాధుల బారిన పడి ఆసుపత్రులకు పరుగులు తీయాల్సి వచ్చే పరిస్థితి రాకముందే ఆ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి కష్టాలను పరిష్కరించి, సురక్షితమైన భూగర్భ జలాన్ని నీటి పథకం ద్వారా నిర్విరామంగా సరఫరా చేయాలని ఆ గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

### కళాశాల అభివృద్ధికి కృషి చేస్తాం.

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.**విద్యార్థులు ప్రయోజకులు అయిన అనంతరం వారి చదివిన విద్యాసంస్థల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అల్యూమినియం అసోసియేషన్ జి. ఐ . సి .టి అధ్యక్షుడు చంద్రమోహన్ మంగళ గిరి పేర్కొన్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని గూడూరు ప్రభుత్వ సిరామిక్ కలశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము చదువుకున్న అభివృద్ధికి శక్తి మేర మా అసోసియేషన్ ఆధ్వర్యంలో సహాయం చేయడం జరిగిందని, భవిష్యత్తులో కూడా కళాశాల అభివృద్ధికి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకుని వారు చదువుకున్న విద్యాసంస్థల అభివృద్ధికి తోడ్పాటు పడాలని సూచించారు ఈ కార్యక్రమంలో , కళాశాల ప్రిన్సిపా ల్ సత్యనారాయణ రావు , రిటైర్డ్ ప్రిన్సిపాల్, అసోసియేషన్ గౌరవ సలహాదారుడుసుబ్బారావు,అధ్యక్షులు



చంద్రమోహన్ మంగళగిరి,ఉపాధ్యక్షులు నక్కా సుబ్రహ్మణ్యం,కార్యదర్శి యల్లంకి శ్రీనివాసరావు,సంయుక్త కార్యదర్శి పగడాల లతీష్ బాబు,కోశాధి కారులు వేముల పాండు నాయుడు,రాచాల నరసింహులు,సమన్వయకర్తలు మెరుగు జలెందర్, దొంతోజు అరుణ్,గొట్టిముక్కల రామకృష్ణ, వంగ విజయలక్ష్మి,కోట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ రెవెన్యూ అధికారులకు

### ఎన్నికల నిబంధనలు వర్తించవా ..!?

ఉన్నారు. మండల కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సిహెచ్ నాగ వాసు పరిస్థితి కూడా ఇదే.. అదే మండలంలో గ్రామాలు మార్తారే తప్ప మండలం మారరు. వీరంతా విధి నిర్వహణలో భాగంగా స్థానిక రాజకీయ నాయకులతో కుమ్మక్కై, వారికి తొత్తులుగా మారి.. మండలం లోనే ఉండిపోతున్నారు. ఇటీవల కాలంలో విడవలూరు మండలంలోని మన్మధరావుపేట లో ఉన్న సర్కారు తోపు (24 ఎకరాలు) భూమిని రీ సర్వే లో భాగంగా ప్రైవేట్ వ్యక్తులకు హక్కు కల్పించారు. నిబంధనల కు విరుద్ధంగా ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారు. నిబంధనలకు తూట్లు పొడిచి ఈ తతంగం నడిపారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా రెగ్యులరైజ్ చేయమని చెప్పిన తహసిల్దార్, ఆర్ఐ లను మాత్రం బదిలీ చేశారు. అయినప్పటికీ ఇంచార్జి తహసిల్దార్ సహకారంతో డి ఎల్ ఆర్ లో నమో చేశారు. స్థానిక వీఆర్వో ప్రోద్బలం తో ఈ వ్యవహారం నడిచింది. పెద్ద ఎత్తున ముడుపులు తీసుకొని ప్రైవేట్ వ్యక్తులకు ప్రభుత్వ భూమిని దారా దత్తం చేయడం విమర్శలకు దారి తీసింది.

**– ఓటర్లను ప్రభావితం చేయడంలోనూ.. వారికి వారే సాటి..!**

ఏళ్ల తరబడి మండలంలో మకాం వేసిన కొందరు వీఆర్వోలు ఓటర్లను ప్రభావితం చేయడంలోను కీలకపాత్ర వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అమాయక ప్రజలను తప్పు దోవ పట్టించి తమ కానుకూలంగా ఉండే రాజకీయ పార్టీలకు కొమ్ముకాస్తున్నట్లు తెలుస్తోంది. ఇదంతా బహిరంగ రహస్యమే అయినప్పటికీ ఉన్నతాధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల ప్రజల మండిపడుతున్నారు. రెవెన్యూ వ్యవస్థలో చీడపురుగుల్లా మారిన వారిని గుర్తించడంలో ఉన్నత స్థాయి అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న వారిపై విచారణ జరపాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మాజీ మంత్రి నారాయణను

# కలిసిన

# బీసీ సమన్వయకమిటీ నేతలు



నారాయణ దిశానిర్దేశం చేశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి, మత్స్యకార, ముదిరాజ్, శాలివాహన, గౌడ, యాదవ్, ఆచారి, విశ్వబ్రాహ్మణ, రజక, నాయీబ్రాహ్మణ, మైనార్టీ, బొందిలిసంఘం, పూసలసంఘం నేతలు బెల్లంకొండ చిన్నయ్య, ఒంటూరు సంతప్, బొమ్మి నాగకిషోర్, కొమ్మరి వేణుగోపాల్, సోమా గోపాల్, పీఎల్ రావు, డాక్టర్ నాశిం భాస్కర్గౌడ్, మణ్యం రాము, తాళ్లూరు రాము, పెళ్లూరు శ్రీనివాసులు, నన్నేసాహెబ్, నరసింహం, జ్ఞానేంద్ర, ఆరంబాకం చంద్రశేఖర్, పోలిశెట్టిలతో పాటు సుమారు 100 మంది నేతలు పాల్గొన్నారు.

### వృద్ధాశ్రయంలో అన్నదానం

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** గూడూరు లో సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమం లో. సాయి అన్విత పాప 10వ పుట్టినరోజు సందర్భంగా తల్లితండ్రులు జే .అశోక్ కుమార్ (ఎల్ఐసి గూడూరు), జే.రాధారాణి (ఎస్బిఐ. గూడూరు) నానమ్మ %జీ%. సుబ్బమ్మ సహకారంతో భోజనాలను పంపిణీ చేశారు .అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్,కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన్ రావు, వాచ్ షాప్ రాము,కుమార్ నాయుడు,వెంకట కృష్ణయ్య(ఆర్ వి కన్స్ట్రక్షన్స్ ), ఆక్వా రమేష్,నాగరాజు,కృష్ణా రెడ్డి, తూపిలి యశ్వంత్, కార్య నిర్వాహకురాలు కల్యాణి తదితరులు పాల్గొన్నారుష్ బాబు,కోశాధి కారులు వేముల పాండు నాయుడు,రాచాల నరసింహులు, సమన్వయకర్తలు మెరుగు జలెందర్, దొంతోజు అరుణ్, గొట్టిముక్కల రామకృష్ణ, వంగ విజయలక్ష్మి,కోట వెంకటేష్ పాల్గొన్నారు.

### నేడు గూడూరు ఆర్డీవో కార్యాలయం నందు

### స్పందన.... హాజరుకానున్న జిల్లా కలెక్టర్



**దక్కిలి మేజర్ న్యూస్:** సోమవారం గూడూరు ఆర్డీవో కార్యాలయం నందు స్పందన కార్యక్రమంనకు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీ షా హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లోని అన్ని శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు కూడా హాజరౌతున్నారు. కావున దక్కిలి మండలం లోని ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని దక్కిలి తాహిసిల్దార్ జి శ్రీనివాస్ యాదవ్ ఎంపీడీవో లీలా మాధవి లు సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

### బ్రహ్మ దేవం గిరిజన కాలనీ.....

### టిడిపి అభివృద్ధి చేయలేదా?

### మీడియాతో టిడిపి నాయకులు.



**ముత్తుకూరు ,ఫిబ్రవరి 18( మేజర్ న్యూస్)** బ్రహ్మదేవం గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన కాలనీని గత టిడిపి ప్రభుత్వం అభివృద్ధి చేయలేదా....మేము చేసిన అభివృద్ధి ఏమిటో చూపిస్తామని స్థానిక తెలుగుదేశం పార్టీ అధికార పార్టీకి సూచించింది. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతోపాటు తెలుగు యువత విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ ఐటి విభాగం తిరుమల శెట్టి సతీష్ నాయుడు మాట్లాడారు. దివంగత కొత్తపల్లి శ్రీనివాసులు సర్పంచ్ గా ఉన్నప్పుడే కాలనీ ఏర్పడిన విషయాన్ని అధికార పార్టీ నాయకులు తెలుసుకోవాలన్నారు. అప్పటినుంచి వైసిపి గెలిచేంతవరకు అభివృద్ధి జరుగుతూనే ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. టిడిపి అభివృద్ధి చేయలేదని చెప్పడం హాస్యాస్పదమన్నారు. తదుపరి మరి కొంతమంది కార్యకర్తలు మాట్లాడారు. అభివృద్ధి గురించి మాట్లాడుకునేందుకు సిద్ధంగా వున్నమన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీదీనయ్య , మైనార్టీ అధ్యక్షులు షేక్ అలీ ముత్తు, మండల తెలుగు యువత ఆర్గనైజింగ్ కమిటీ నిర్వాహకులు మేకల శివశంకర్ , పార్టీ సీనియర్ కార్యకర్తలు దాసరి శివ ప్రసాద్, అత్తిపాటి సురేష్,నాటారి నాగేంద్ర, పాపయ్య, పల్లాల కృష్ణయ్య, రవీంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సంగం లో చికెన్ విక్రయాలునిలిపివేత.



**సంగం మేజర్ న్యూస్.** మండల కేంద్రమైన సంగం పంచాయతీ పరిధిలో బర్డ్ ఫ్లోవ్యాధివ్యాప్తి చెందుతున్న నేపద్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారంచికెన్ విక్రయాలు పూర్తిగా నిలిపివేశారు. బర్డ్ ఫ్లూ కలకలం నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో చికెన్ విక్రయాలు పూర్తిగా నిలిపివేశారు. చికెన్ దుకాణాలు వేలవేల బోయాయి.కొనేవారు రాక చికెన్ దుక్కనాలు ఖాళీగా దర్శనమిచ్చాయి. ఈ క్రమంలో చేపలు మటన్. దుకాణాలు కళకళలాడాయి. ఉదయం నుండి మాంసప్రియులు మటన్, చేపలు దుకాణాలు వద్ద బాలు తీరారు.

# ఓటు హక్కు వినియోగించుకోండి



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని హెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు కోరారు ఆదివారం మండల కేంద్రమైన ఏఎస్పేటలో
హెడ్స్ సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నెహ్రూ యువకేంద్ర నెల్లూరు వారి సహకారంతో ఓటర్ నమోదు ఎన్నికల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఏఎస్ పేట లోని బస్టాండ్ సెంటర్ దర్గా సెంటర్ లలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు ఓటు అనే రెండు అక్షరాలకు దేశ చరిత్ర లనే మార్చేస్తుంది కుల మత ప్రాంత లింగ జాతి భాష అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులు అందరికీ భారత రాజ్యాంగం ఓటు హక్కును కల్పించింది ఓట్ల సేకరణ కోసం వివిధ పద్ధతులు ఉన్నాయని హెడ్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు సాధారణ ఓటు రెండు టెండర్ ఓటు మూడు సర్వీస్ ఓటు నాలుగు ప్రాక్సీ ఓటు ఐదు పోస్టల్ బ్యాలెట్ మరియు అత్యవసర సమయాల్లో ఛాలెంజ్ ఓటు టెండర్ ఓటు లాంటి ఓట్లు ఉంటాయని వీటన్నిటిపై ఓటర్లకు అవగాహన కల్పించారు అలాగే ఓటు హక్కు అవగాహనపై కరపత్రాలను తయారు చేయించి బస్టాండ్ సెంటర్లో దర్గా సెంటర్లో ఉన్న ఓటర్లందరికి పంపిణీ చేశారు అలాగే ఏఎస్ పేటలోని అన్ని విధులలో కరపత్రాలను అందజేసి ఎన్నికలపై అవగాహన కల్పించారు అలాగే భారతదేశ పౌరుడైన నేను ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతానని మతం జాతి ప్రాంతం కులం వర్గం భాష తేడా లేకుండా ఎటువంటి ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలలో నిర్భయంగా ఓటు చేస్తానని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నానని ఓటర్లు చేత ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు అలాగే నోటు వద్దు ఓటు ముద్దు ప్రలోభాలకు ఓటును అమ్ముకోవద్దు ఓటు హక్కు వినియోగించుకోండి నిర్భయంగా ఓటు వేయండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అని అందరూ ఓటర్లు నినాదాలు చేశారు

## పల్లెల సమగ్రాభివృద్ధికి పని చేస్తాం.తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించండి:గణపర్తి కిషోర్ నాయుడు.

### ఇంటింటికి సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం.

### ఆలేటిపాడులో ఇంటింటికి తెలుగుదేశం,బాబు షూరిటీ

### భవిష్యత్తుకు గ్యారెంటీపై ప్రచారం.



**చిట్టమూరు మేజర్ న్యూస్** ప్రతి పల్లెలో మౌలిక వసతుల రూపకల్పన,సమగ్రాభివృద్ధికిపునరంకితమై పని చేస్తామని, తెలుగుదేశం పార్టీని ఆదరించాలని తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు కోరారు.ఆదివారం చిట్టమూరు మండలం ఆలేటిపాడులో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నట్టం బాబు,సుధాకర్ రెడ్డి,ఈగ రాజయ్య,ఈగ నాగయ్య,కొడివాక మనోహర్ స్థానిక నాయకులతో కలిసి 19వ రోజు ఇంటింటికి తెలుగుదేశం,బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీపై ప్రచారం నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి,గూడూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించి,కర పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అందరికీ అందుబాటులో ఉండి,ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. పేదల అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన తెలుగుదేశం పార్టీని 2024 ఎన్నికల్లో ఆదరించి,గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గణపర్తి గోపాల్ నాయుడు,గణపర్తి బాబు నాయుడు,సర్పంచ్ రాజేష్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లూరు మణి,నాయకులు ఖలీల్,బల్లి ఉదయ్,గణపతి,అబ్దుల్ రెహమాన్,తెలుగు యువత కార్యదర్శి కావలి సునీల్,హరిలతో పాటు నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నాను.

### -సమస్వయకర్త మేకపాటి



**ఉదయగిరిమేజర్ న్యూస్.** ఉదయగిరి నియోజకవర్గంలో తన దృష్టికి వచ్చిన ప్రజాస మ స్యలు వెంటనే పరిష్కరిం చేందుకు కృషి చేస్తున్నానని నియోజవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రె డ్డి పేర్కొ న్నారు. ఆయన ఆదివారం పట్టణంలోని శ్రీనగర్ కాలనీ, మంగలికట్ట, యూనియన్ రోడ్డు వీదుల్లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆ యాప్రాంత వాసులు పలుసమస్యలు ఆయన దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన స్పందించి సమస్యలు వరిస్కరిం చడం తోపాటు, అధికారుల ద్వారా పరిష్కరించేసమస్యలు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలుతీసుకుం టానని హామీ ఇచ్చారు.ప్రభుత్వం ప్రజాసమస్యలను ప్రజాప్రతినిదులుగ్రామాల్లో వారివద్దకు వెళ్లి తెలుసుకుని పరిష్కరించేందకే రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నదన్నారు. మామేకపాటి సోదరుల కుటుంబాలు సుమారు 40ఏళ్లకు పైగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోవుండి వారితో మమేకమైవున్నామన్నారు..అన్నగారు మేకపాటి రాజమోహన్ రెడ్డి ఈ ప్రాంతంలో ప్రజలకు విద్యఅవసరమని ప్రాథమిక పాఠశాలలస్థాయినుండి డిగ్రీ, ఇంజనీరింగ్, వ్యవసాయకళాశాలల ఏర్పాటుకు ఎంతోకృషి చేశారని ఆవిషయం ప్రజలు గమనించాలన్నారు. తామకుటుంబం ప్రజలకు అందుబాటులో వుండివారికి అండగా వుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ గానుగపెంటపల్లి,ఓబుల్రెడ్డి, జడ్సికో ఆప్షన్ సభ్యులుగాజుల, తాజుద్దీన్, జీసీఎస్ కన్వీనర్ కె. కృష్ణారెడ్డి, నాయకులు అక్కి భాస్కరరెడ్డి, జి.తిరుపతి, జి.శ్రీనివాసుల రెడ్డి, ఎండి. కరీం, దస్తగిరి అహ్మద్ జి.వెంగళరెడ్డి, , దర్వీష్, ఎన్.ప్రసాద్, డి.చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు

### టిడిపి అధికారంలోకి రావాలి సైకిల్ యాత్ర..

**సంగం. మేజర్. న్యూస్.** రాష్ట్రం లో టీడీపీ అధికారం లోకి రావాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుతూ కదిరి నియోజకవర్గానికి చెందిన సతీష్ అనే టీడీపీ అభిమాని సైకిల్ యాత్ర ఆదివారం చేపట్టారు.కదిరి నుండి నెల్లూరు వరకు చేపట్టిన సైకిల్ యాత్ర సంగం కి చేరింది. నెల్లూరు లో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని కలిసి మాట్లాడటానికి వెళ్తున్నట్లు తెలిపారు.



## సంగీత,నృత్య విద్యాలయంలో కోలాహలంగా గజ్జెపూజోత్సవం

### -ఆకట్టుకున్న మువ్వలధారణ నృత్యాలు





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని శ్రీ భారతి సంగీత నృత్యవిద్యాలయంలో ఆదివారం విద్యాలయం ఆర్గనైజర్ కె.అపర్ణాచక్రవర్తి ఆధ్వర్యంలో గజ్జెపూజోత్సవ కార్యక్రమాన్ని అత్యంత కోలాహలంగా నిర్వహించారు. స్థానిక శ్రీఅన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరాలయం(శివాలయం) ప్రధానఅర్చకులు, రాష్ట్ర అర్చకసంఘ అధ్యక్షులు బ్రహ్మశ్రీ మేళ్ళచెరువు శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో ఈ గజ్జెపూజోత్సవం (మువ్వలధారణ) నిర్వహించారు. విద్యాలయం ఆర్గనైజర్ అపర్ణాచక్రవర్తి పర్యవేక్షణలో నాట్యగురు ఆనంద్ నిర్వహణలో నృత్యకారులైన చిన్నారులు, పెద్దలు మువ్వలధారణ వేషధారులై నృత్యప్రదర్శనలిచ్చారు. ఈసందర్భంగా 15మంది చిన్నారులకు కింకిణీధారణం చేశారు. ఆత్మకూరులో ఆసక్తిగల సంగీత,నృత్య ప్రియుల సౌకర్యార్ధం అపర్ణాచక్రవర్తి వ్యయప్రయాసలతో శ్రీ భారతి సంగీత,నృత్య విద్యాలయాన్ని ఏర్పాటుచేసి గత మూడేళ్ళుగా అనేకమందికి శిక్షణ ఇస్తున్నారు. దాంతో పాటు ఇలాంటి ప్రత్యేక నృత కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఈ ప్రదర్శనలకు ప్రముఖులైన మేళ్ళచెరువు శివకుమార్‌శర్మ హాజరుకావడం విశేషం కాగా ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకోవడం మరింత సంతృప్తికరంగా ఉందని అపర్ణాచక్రవర్తి పేర్కొన్నారు. ఈసందర్భంగా శివకుమార్‌శర్మ, నాట్యగురు ఆనంద్ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో విద్యాలయ నిర్వాహక ప్రతినిధులు రాగరంజిత, నాగనందిత, నృత్య శిక్షకులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన “సూరా”



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని జెఆర్‌పేటకు చెందిన ఆర్.ఈశ్వరయ్య వివాహం శనివారం రాత్రి స్థానిక రవితేజ కళ్యాణమండపంలో జరుగగా హాజరైన మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి వధూవరులను ఆశీర్వదించారు. రేకలగుంట అంకయ్య(లేట్)-కామాక్షమ్మ దంపతుల కుమారుడైన ఈశ్వరయ్యకు బాపట్లకు చెందిన డి.చెన్నకేశవులు-సుభాషిణిల కుమార్తె చంద్రతేజతో వివాహం జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న సూరాభాస్కరరెడ్డి వారి ఆశీర్వదించి వధూవరుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. మరో కౌన్సిలర్ పొడమేకల పెంచలయ్యయాదవ్ కూడా ఈ వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులు ఈశ్వరయ్య-చంద్రతేజలను ఆశీర్వదించారు. రంగరంగవైభవంగా జరిగిన ఈకార్యక్రమంలో వధూవరుల బంధుమిత్రులు, ఇతర ప్రముఖులు, శ్రేయోభిలాషులు, వివిద ప్రజాసంఘాల ప్రతినిధులు తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

# వీవర్స్‌కాలనీలో సమస్యల కాపురం -కనికరించని పాలకవర్గం







### -అధ్వాన్నపు రోడ్లతో అవస్థ

### -అస్థవ్యస్థంగా డ్రైనేజి వ్యవస్థ

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వీవర్స్‌కాలనీలో సమస్యలు కాపురం చేస్తున్నాయంటూ కాలనీవాసులు పలువురు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. అనాదిగా తాము గొంతెత్తి అరుస్తున్నా తాగునీటి సమస్య కొంతమేరకు తీరిందే తప్ప రోడ్లు, డ్రైనేజి సమస్యలు తీరడం లేదని వారు చెబుతున్నారు. అసలే ఈకాలనీ ఏరియా లోతట్టు తేలికనేల ప్రాంతం కావడంతో చిన్నపాటి వర్షానికి కూడా బురదమయమౌతుంటుంది. పట్టణానికి ఒకటిన్నర కిలోమీటరు దూరంలో ఉన్న ఈకాలనీ గతంలో నెల్లూరుపాళెం పంచాయతీ పరిధిలో ఉంటూ కనీస వసతులకు నోచుకోలేదు. ఏడేళ్ళక్రితం మున్సిపాలిటీలో చేరినా సమస్యలు నేటికీ పరిష్కారం కావడం లేదు. అక్కడున్న వారంతా చేనేత కార్మికులు కాగా ఇతరులు కూడా కొందరు అక్కడకు చేరుకున్నారు. గతంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండగా కొంతకాలం ట్యాంకర్లద్వారా నీటిని సరఫరా చేశారని, అనంతరం కొంతమేరకు సమస్య పరిష్కరించారని చెబుతున్నారు. రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని, సైడు కాలువలు అక్కడక్కడా కొంతవరకే నిర్మించడంతో ఎక్కడికక్కడే నీరు నిల్వ అవుతుంటాయని వారు ఆవేదనతో చెబుతున్నారు. గతంలో ఓట్లు ఆత్మకూరు పంచాయతీలో, పరిధి నెల్లూరుపాళెం పంచాయతీలో ఉండగా తమ సమస్యలు పరిష్కరించలేని పరిస్థితి ఉండేదని, ప్రస్థుతం మున్సిపల్ పరిధిలోని చేరినా ఫలితం లేకపోతుందని వారు వాపోతున్నారు. తమ కాలనీ పట్టణానికి దాదాపు 2కిలోమీటర్ల దూరంలో ఉండగా ఇక్కడ పాఠశాల లేనందున తమ బిడ్డలు కాలనినడకన వెళ్ళడం ఇబ్బందికరంగా ఉంటుందంటున్నారు. అన్ని ప్రాంతాల్లో సిమెంటు రోడ్లు , సైడుకాలువలు నిర్మించుకుంటున్నా తమ కాలనీలో మాత్రం ఏర్పాటు చేయడం లేదని వారు ఆవేదనతో చెబుతున్నారు. జిల్లా కలెక్టరయినా స్పందించి తమ అవస్థలు తొలగించాలని వారు కోరుతున్నారు.

# చోళరాజుల వైభవచిహ్నం -మహిమలూరు వేణుగోపాలస్వామి ఆలయం







**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం మహిమలూరులో నాటి చోళుల పాలనీవైభవానికి తీపిచిహ్నంగా ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం కొంతకాలం ఆదరణకు నోచుకొనకున్నా తదుపరి జీర్ణోద్ధరణ జరిగి కళకళలాడుతుంది. ఆత్మకూరు ప్రాంతంలో వివిద వంశాల రాజులు పరిపాలించిన చరిత్ర ఉంది. మండలంలోని మహిమలూరును చోళులు పాలించిన రోజుల్లో నిర్మితమైన శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయం అలనాటి అవశేషంగా ఉంది. ఆగ్రామానికి చెందిన పొన్నవోలు రాజగోపాల్‌రెడ్డి,లక్ష్మికాంతమ్మ దంపతులు చొరవతీసుకొని స్వంత భూరివిరాళం సమకూర్చడంతోపాటు ప్రభుత్వం నుండి కూడా కొంత నిధులు రాబట్టి ఆలయాన్ని జీర్ణోద్ధరణ గావించారు. ఈఆలయ చరిత్ర ఎంతో ఘనమైనది కావడంతో ఇరుగుపొరుగు గ్రామాల వారు కూడా దర్శించుకుంటుంటారు. అడుగడుగునా ప్రాచీన అవశేషాలతో ఈ ఆలయం దర్శనమిస్తుంది. శాలివాహనశకం 1838నలనామ సంవత్సరంలో మహిమలూరు వేణుగోపాలస్వామి ఆలయాన్ని నిర్మించినట్లుగా ఆధారాలున్నాయి. అప్పట్లో ఈ ప్రాంతాన్ని చోళులు పరిపాలించారని, వారు మహిమలూరు ప్రధానకేంద్రంగా పాలన సాగించారని శాసనాలున్నాయి. ఈగుడిలోని శాసనాలనుబట్టి బట్టి బుజబలవీర ఎర్రసిద్ధన దేవచోడమహారాజు త్రిభువన చక్రవర్తియగు కుళోత్తుంగచోళునకు సామంతుడని, నెల్లూరును పాలించిన మనుమసిద్ధి ముత్తాత గొల్లపిండి బియ్యపునాయుడు మహాప్రధానిగా, సమస్త సేనానిగా ఉండేవారని తెలుస్తోంది. తన సోదరుడు బమ్మినాయుడు తిరువడిబలిలోని తోకగూడూరునాటికి రాజధానియైన మహిమలూరులో చెన్నకేశవస్వామి ప్రతిగా కొన్ని గ్రామములు దానం చేసెనని ఆధారాలున్నాయి. ఎర్రసిద్దన నాటి మట్టికోట, చెన్నకేశవస్వామి ఆలయం మహిమలూరులో శిధిలమయ్యాయి. ప్రాచీనశిల్పకళా నైపుణ్యం ఉట్టిపడేలా నాటి శిలలు, రాతిస్థంభాల మండపం, గుడి తదితరాలు అందరినీ విశేషంఆ ఆకట్టుకుంటుంటాయి. పురాతన నగిషీతో మూలవిరాట్ రాతివిగ్రహం,



మరో 3విగ్రహాలున్నాయి. గుడిలోని రుక్మిణి,సత్యభామ అమ్మవార్ల పంచలోహ విగ్రహాలను 22సంవత్సరాల క్రితం దొంగిలించగా కొంతకాలానికి ఆచూకి లబించింది. ఆలయ ప్రధానద్వారం, ఎత్తైన గోపురం, ప్రాకారస్థంభాలు ఒకే రాతితో నిర్మించిన ద్వారబంధురాలు అనాటి శిల్పకళామేధాసంపత్తిని చాటుతున్నాయి.1926లో తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహకారంతో వైద్యుల శ్రీగంజాం నర్శింహాచార్యులు ఆలయంలో నిత్యధూపదీపనైవేద్యాలను పునరుద్ధరించారు. ఈఆలయానికి గతంలో మహలూరు, దేపూరు, నాగులపాడు, నారంపేట, కరటంపాడు, రేవూరు, పొనుగోడు, అప్పారావుపాళెం, మురుగుళ్ళల్లో మాన్యాలుండేవి. ఈ ప్రాచీన ఆలయం అందరినీ విశేషంగా ఆకట్టుకుంటుండడంతోపాటు స్వామి, అమ్మవార్లు అందరికీ అత్యంత మహిమగలవారుగా నమ్మకం కలిగి దర్శనం చేసుకుంటుంటారు. అనేకమంది ఆలయం ప్రాంగణంలో వివాహాలు చేసుకుంటుంటారు.

## హెల్త్ ఎంప్లాయిస్ నూతన కార్యవర్గం



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శానిటేషన్ మరియు సెక్యూరిటీ సిబ్బందితో నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందని భాషా గారు పాల్గొని కార్మికులు సమస్యలు పరిష్కారం అవ్వాలంటే సంఘంగా ఏర్పడి తమ సమస్యలు పరిష్కారం చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి శివప్రసాద్ గారు కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు జి లక్ష్మీపతి గారు సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు నాగయ్య గారు హాజరత్ అయ్యగారు ఉపాధ్యక్షులు డేవిడ్ రాజుగారు పాల్గొన్నారు .అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది .నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీనివాసులు, భవాని కమిటీ సభ్యులుగా ప్రసాద్, సాదిక్, చంద్ర ,ఉమామహేశ్వరి ,పుష్పమ్మ కుమారి, జ్యోతి ,అంకమ్మ ,గంగాధర్ జయమ్మ ,వెంకటలక్ష్మి, సుకన్య ,గౌరవ అధ్యక్షులుగా పటాన్ జిలాని భాషా గారిని ఎన్నుకోవడం జరిగినది.

## గూడూరులో స్పందనకు హాజరుకానున్న

## జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ

**వాకాడు మేజర్ న్యూస్**గూడూరు ఆర్ డి ఓ కార్యాలయం లో నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన గ్రీవెన్స్ కార్యక్రమానికి తిరుపతి జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ హాజరవుతారని వాకాడు తహసీల్దార్ నరసింహరావు తెలిపారు. ఈ స్పందన కార్యక్రమానికి గూడూరు డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజనల్ అధికారులు హాజరవుతారన్నారు,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# స్పందనకు హాజరుకానున్న

# జిల్లా కలెక్టర్

**గూడూరు, మేజర్న్యూస్** ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమం నేడు (సోమవారం) ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఆర్డీఓ కిరణ్కుమార్ తెలిపారు. ఉదయం 10 గంటల నుండి నిర్వహించనున్న స్పందన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా జి లక్ష్మీ శ పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి గూడూరు డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు తప్పక హాజరు కావాలనితెలిపారు.అయితే జిల్లా కలెక్టరేట్ లోని స్పందన కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని ఆ ప్రకటనలో తెలిపారు.



నెల్లూరు మేజర్ న్యూస్ కావలి నియోజకవర్గంలో జనసేన పార్టీ కార్యాలయం ఏర్పాటు సందర్భంగా కావలి పట్టణం నుంచి పార్టీ ఆఫీస్ వరకూ నిర్వహించారు... అనంతరం జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ జనసేన పార్టీ కావలి పార్టీ కార్యాలయం ప్రారంభించడం జరిగింది.. ఈ కార్యక్రమం కావలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ అలహరి సుధాకర్ చేతుల మీదుగా జరుగగా ముఖ్య అతిథులుగా జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ ఆత్మకూరు ఇన్చార్జ్ శ్రీధర్ జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర,అరం ఖాన్,గునుకుల కిషోర్,రాయపాటి అరుణ,సాయి, వెంకయ్య,ఋషి,సుధీర్ తదితరులు పాల్గొన్నారు

# నూర్ భాషా ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమం.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో నూర్ భాషా కులస్తులు వనభోజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నూర్ భాషా నాయకులు మాట్లాడుతూ, కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 23 లక్షల మంది నూరు బాషా కులస్తులు ఉన్నారని తెలిపారు. నూరు భాష కులస్తులకు చట్టసభలో అవకాశం ఇచ్చే పార్టీఏదికూడా లేదని తెలిపారు. రాబోవు 2024 అసెంబ్లీ ఎన్నికల్లో నూరు బాషా కు రెండు ఎంపీ స్థానాలు ఐదు అసెంబ్లీ సీట్లు కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీల వారిని డిమాండ్ చేశారు. అలాగే నూర్ భాషా లు ఎదుర్కొంటున్న సమస్య స్కూల్లో చదివిన ముస్లిం కులస్తులు టిసి ఇచ్చే సమయంలో కొంతమంది ప్రధానోపాధ్యాయులు ఇండియన్ నా హిందూన దూది ఆకులని రాస్తున్నారు దీని వలన నూర్ భాషాలకు మైనార్టీ బెనిఫిట్స్ పొంగలేకపోతున్నారని వారు తెలిపారు. ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని వారు తెలిపారు. మాకు



ఇండియన్ ముస్లిం అనే జీవో ఇవ్వవలసిందిగా ముఖ్యమంత్రిని కోరారు. నూర్ భాషా వనభోజన కార్యక్రమం అత్యంత విజయవంతంగా జరిగించినందుకు కావలి కమిటీ వారికి అభినందనలు తెలిపారు.

# బూడిదలో పోసిన పన్నీరుగా నిధులు









### -వృధాగా శిధిలమవుతున్న భవనాలు

### -పట్టించుకోని పాలకులు

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరు ప్రాంతంలో పలుచోట్ల అవసరం ఉన్నాలేకున్నా, అనుబంధ అవసరాలు తీర్చకున్నా ముందస్తు చూపులేకుండా అనేక భవనాలను లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన పాలకులు వాటిని సద్వినియోగం చేయడం, నిర్మాణాలు నిలిచి ఉంటే పరిశీలించి పూర్తిచేయించడం, నిర్మించిన భవనాలు నిరుపయోగంగా ఉంటే వాటిని వినియోగంలోకి తెచ్చేలా తీసుకోవాల్సిన చర్యలు గురించి యోచించడం జరగనందున అనేక భవనాలు నిరుపయోగంగా, శిధిలమవుతూ కన్పిస్తున్నాయి. ఆత్మకూరులో గతంలో నిర్మించిన ఒక కమ్యునిటిహాలు మాత్రం సచివాలయంగా వినియోగిస్తున్నారు. ఇక అనేక భవనాలు నిరుపయోగంగా శిధిలమవుతుండగా విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున పలు పాఠశాలలు మూతపడగా ఆ భవనాలు కూడా నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. గతంలో నువ్వురుపాడు మజరా పాతజంగాలపల్లిలో పాఠశాల లేకుండానే ఒక భవనం నిర్మించారు. అదెలా సాధ్యమైందో అప్పటి అధికారులకు తెలియాల్సి ఉంది. ఈ భవనం మాత్రం శిధిలమైంది. నెల్లూరు -ముంబాయి రహదారిపై ఆత్మకూరు మండలం కరటంపాడు మజరా సాతానుపల్లి గ్రామం గతంలో వరదతాకిడికి గురవుతుందని, పునరావాసం కావాలని వారంతా కోరడం, ప్రభుత్వం దాదాపు 25లక్షల రూపాయల వ్యయం చేయడం చకాచకా జరిగి రెండు దశాబ్దాలుదాటినా పునరావాసం పూజ్యం కాగా నిర్మించిన రెండు భవనాలు శిధిలమై కంపచెట్ల మధ్య దర్శనమిస్తున్నాయి. సాతానుపల్లికి సమీపంలో ఒకవాగు ఉండగా వర్షాకాలం ఆవాగు పొంగి ఈ గ్రామంలోకి నీరు ప్రవేశిస్తుండేవి. తరచూ వరద తాకిడికి గురవుతున్నందున తమకు ఎగువ ప్రాంతంలో గ్రామసమీపాన ఇంటిస్థలాలిచ్చి పునరావాసం కల్పించాలని వారంతా కోరారు. కరటంపాడు గ్రామ నాయకులు గార్లపాటి వేణుగోపాల్నాయుడు, దావా పెంచలరావు, పఠాన్సాబ్జాన్ఖాన్లు ఈవిషయమై అప్పటి ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు దృష్టికి తీసుకెళ్ళగా ఆయన జిల్లా అధికారులతో మాట్లాడి భూమికొనుగోలు పథకం ద్వారా ఒక రైతుకు చెందిన భూమిని కొనుగోలు చేయించి సాతానుపల్లికి చెందిన ఎస్సి,బిసిలు దాదాపు 100మందికి ఇంటినివేశనస్థల పట్టాలిచ్చారు. ఆస్థలం వద్దకు వెళ్ళే మార్గంలో అప్పట్లో దాదాపు 2లక్షల రూపాయలతో రోడ్డు నిర్మించారు. ఈమార్గంలో కాలువ ఉండగా దాదాపు 2లక్షల రూపాయలతో కల్వర్టు నిర్మించారు. పునరావాస ప్రతిపాదిత స్థలంలో ప్రభుత్వం 3లక్షల వ్యయంతో పాఠశాల భవనం నిర్మించారు. అప్పటి ఎంపి ఉక్కాల రాజేశ్వరమ్మ తమ పార్లమెంటు నిధులు 8లక్షలు కేటాయించగా ఒక కమ్యునిటీహాలు నిర్మించారు. అయితే ఇంతగా చేసిన ప్రభుత్వం వారికి ఇళ్ళు మాత్రం కేటాయించలేదు. పెద్ద సంఖ్యలో ఇళ్ళు మంజూరు సాధ్యం కావడం లేదని నాయకులు కూడా చేతులెత్తేశారు. దాంతో ఐదారేళ్ళు పునరావాసం ఊపే లేకుండాపోయింది. 10సంవత్సరాల క్రితం కొందరికి ఇందిరమ్మపథకం ద్వారా పక్కాగృహాలు మంజూరు కాగా ఐదారు మంది పునాదులు నిర్మించారు. కారణాలేవైనా లక్ష్యం మాత్రం నేటికీ నెరవేరకపోగా నిర్మించిన భవనాలు శిధిలమై దర్శనమిస్తున్నాయి. ఈ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇంటిస్థలాలిచ్చేలా నిర్ణయించగా కరటంపాడులో కూడా కొందరికి స్థలాలు ఇవ్వాలని పునరావాస ప్రతిపాదిత స్థలం ప్రాతిపాదించగా ఆగ్రామస్థులు,యువత పెద్ద ఎత్తున ఆర్డీవో కార్యాలయానికి తరలివచ్చి తమకు కేటాయించిన స్థలాలు తమకే ఉంచడంతోపాటు ఇళ్ళు మంజూరు చేయాలని కోరారు. అయితే సర్దుబాటు ధోరణిలో ఒక ఎకరా స్థలం మాత్రం అర్హులైన పేదలకు కేటాయించేలా అంగీకారం కుదిరిందని, ఆమేరకు లేఅవుట్ తయారు చేశారని చెబుతున్నారు. అయితే మిగతా స్థలాల్లో తమకు దాదాపు 100 పక్కాగృహాలు మంజూరు చేస్తే నిర్మించుకొని అక్కడ నివాసాలేర్పరుచుకుంటామని సాతానుపల్లి వాసులు చెబుతుండేవారు. ప్రభుత్వాలు లక్షలాది రూపాయల నిధులు వ్యయం చేసి నిర్మించిన భవనాలు నిరుపయోగం లేకుండా సత్వరమే లక్ష్యసాధనకు కృషిచేయకపోవడం వలనే ఇలాంటి పరిస్థిలు ఏర్పడుతున్నాయని ఈప్రాంత ప్రజలు వ్యాఖ్యానిస్తుంటారు. ఆత్మకూరు ప్రాంతంలో అలాంటి ఉదాహరణలు చాలానే ఉన్నాయి. మహిమలూరులో ఒక డ్వాక్రాభవనం అదేమాదిరిగా శిధిలమవుతోంది. ఎత్తిపోతల పథకాలు అనేకం మూలపడిపోయాయి. ఆత్మకూరు ఇరిగేషన్బంగ్లా ఆవరణలో ఒక మెప్మా భవనం గోడలకు పరిమితమై శిధిలమవుతోంది. ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో అనేక భవనాలు, ఫారెస్ట్ కాంప్లెక్స్ ఆవరణలో పలుభవనాలు శిధిలమవుతున్నాయి. వాటి గురించి కనీసం యోచించిన వారే లేరు. ఇప్పటికైనా మరి స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

# ఎన్నికల మార్గ దర్శకాలను తప్పనిసరిగా పాటించాలి.



-ఆర్వో ప్రేమ్ కుమార్

ఉదయగిరిమేజర్ న్యూస్.త్వరలో జరగనున్న సార్వత్రి ఎన్నికలకు సంబందించి నియోజ కవర్గంలో నియమించిన ఎన్నికల అధికారులు, సిబ్బంది ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తుండాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ఎధికారి రాజా రామేష్ ప్రేమ్ కు మార్ పేర్కొన్నారు. ఆయన ఆదివారం ఉదయగిరిలోని మేకపాటి గౌతమ్ రెడ్డి ప్రభుత్వ వ్యవసాయకళాశాల్లో సెక్టారు అధికారులు, పోలీసు అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ నియమించిన సిబ్బందిఎన్నికలు ముగిసేవరకు ఎన్నికల కమిషన్ పరిధిలో వుండాలన్నారు. శిక్షణలో ప్రతి అంశాన్ని తెలుసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలు, నిబంధనకు బాగా చదువు కోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించి ఓటర్లు స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగిం చుకునేలా చూడాలి. ఎన్నికలవిదులు బాధ్యతగా నిర్వహిం చాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లో అన్నివసతలు చూసుకోవాల్సిన బాధ్యతగా సిక్టారు అధికారుల దే నన్నారు. ఈకార్యక్రమంలో కావలి డిఎస్పీ వెంకటరమణ, సిఐ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్బరాబాదులో పోలియో వికలాంగుడికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ ఏఎస్ పేట మండలం అక్బరాబాదు గ్రామానికి చెందినపోలియో వికలాంగుడు ఎమ్ అదిశేశారెడ్డి కి వైద్య ఖర్చుల నిమిత్తం 60,000 రూపాయలసొంత నిధులను ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అందజేశారుపోలియో వ్యాధి సోకి వైద్య చికిత్స అందుకుని ప్రస్తుతం వికలాంగుడై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఎం ఆదిశేష రెడ్డి కి కుటుంబ పరిస్థితి స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్బరబాదు గ్రామంలో జరుగుతున్న విజయభవ యాత్రలో వివరించగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అతని కుటుంబ ఖర్చుల నిమిత్తం 60 వేల రూపాయలు సొంత నిధులు అందించి దాతృత్వం చాటుకున్నారు అలాగే వారి కుటుంబ సభ్యులకు భరోసానిస్తూ తక్షణమే ముఖ్యమంత్రి సహాయ నిధి నగదు కూడా వచ్చేలా ప్రయత్నిస్తానని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జడ్ పి టి సి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ జెసిఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష రాజవోలు సొసైటీ మాజీ అధ్యక్షుడు కాటంరెడ్డి నరసింహారెడ్డి షేక్ జిలాని భాష షేక్ షేరాజ్ అక్బరాబాదు సర్పంచ్ వెంకు రెడ్డికృష్ణారెడ్డి ప్రతాప్ రెడ్డి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కంటైనర్ టెర్మినల్ పై పచ్చి అబద్ధాలు.

## సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.



ముత్తుకూరు, ఫిబ్రవరి 18( మేజర్ న్యూస్) కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ పట్ల అధికార పార్టీ నాయకులు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని ప్రజలు నమ్మే స్థితిలో లేరని సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ముత్తుకూరు పట్టణ కేంద్రంలో వివిధ ప్రాంతాల్లో ఆయన టిడిపి ఆధ్వర్యంలో బాబు సూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి వెళ్లి కృష్ణపట్నం పోర్ట్ ను కాపాడుకుందాం అంటూ కరపత్రాలను పంచిపెట్టి టిడిపి అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ నేపథ్యంలో టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు ఈపూరు ముని రెడ్డి, పట్టణ అధ్యక్షులుబోలి గర్ల శ్రీనివాస్ యాదవ్ , తిరుపతి పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పెడకాల కాంతారావు, మత్స్యకార కమిటీ విభాగం అధ్యక్షులు ఏడుకొండలు, పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్, మైనార్టీ అధ్యక్షులు షేక్ అలీ ముత్తు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జగనన్నకు మరో అవకాశం కల్పిద్దాం

## -మేకపాటి రాజగోపాల్ రెడ్డి



ఉదయగిరి:రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా, ప్రభుత్వపదకాలు కొనసాగాలన్నా త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కలసికట్టుగాపనిచేసి జగన్మోహన్రెడ్డిని సీఎంగా రెండోసారి చేసుకునేందుకు అవకాశం కల్పిద్దామని నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త మేకపాటి. రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మండలంలోని దుర్గంపల్లెలో ఆత్మీయసమావేశం నిర్వహించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చారన్నారు.ఆయన పాలనలో అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వ సంక్షే మ పథకాలు అందిస్తున్నఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. అన్ని వర్గాలవారికి రాజకీయపదవుల్లో సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు.ప్రతి ప్రభుత్వ పథకంలోను మహిళలను భాగస్వామ్యం చేస్తూ వారికి అండగానిలవాళ్లన్నారు ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. జగనన్నపాలనలో ప్రతిగ్రామంలో లక్షలరూపాయల విలువచేసే అభివృద్ధిపనులు జరిగాయన్నారు. నవరత్నాలుపదకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధిచేకూరిందన్నారు. గతంలో సిఎంలు చేసిన పాలనను, జగనన్న చేసినపాలననుబేరీజువేసుకుని ఆయన్ను ఆశీర్వదించాలన్నారు. ప్రతిపక్షాలుచేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలన్నారు. కార్యకర్తలు, నాయకులు చి న్నపాటి విభేదాలను విడనాడి పార్టీ గెలుపుకుకోసం సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ ఎన్నికల్లో సీఎంగా జగన్మోహన్రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలన్నారు. ఓటువేసే విషయంలోప్రతి ఒక్కరు అలోచించి వేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ దాని ముత్తుజా హుస్సేన్ గడియాల్చి ఎస్ దాని ఎండి రియాజ్ సందాని ఉప్పుటూరు శ్రీనివాసులు సలీం తదితరులు పాల్గొన్నారు

# 53 మద్యం బాటీళ్లు స్వాధీనం



ఉదయగిరిమేజర్ న్యూస్.ఉదయగిరి సెబ్ కార్యాలయ పరిధిలోని మర్రిపాడు మండలంలో శనివారం రాత్రిజిల్లా టా స్క ఫోర్స్ బృందం బెల్టుదుకాణాలపై దాడులు నిర్వహించి 53 మద్యం బాటిళ్లుస్వాధీనం చేసుకో వడంతోపాటు ఇద్దరు నిర్వాహకులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు స్థానిక సెబీసీఐ ఆర్.వెంకటరమణమ్మ,ఎస్ఐఐ మల్లిఖార్జునలుతెలిపారు. వారు ఆదివారం సిబ్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూఉన్నతాధికారులనుండి రాబడిన సమాచారం మేరకు ఈదాడులు నిర్వహించామన్నారు.ఈదాడుల్లో కన్నెలూరి,సిద్ధయ్య నుండి31, కన్నెలూరి, వేమయ్యనుండి 22 మద్యం బాటిళు స్వాదీనం చేసుకున్నామన్నారు. ఈదాడుల్లో సిబ్బంది వెంకటేశ్వర్లు, కోటి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# మనస్సును జయించడమే అసలైన ఆధ్యాత్మికత



వింజమూరు మేజర్ న్యూస్ మనసే మనకు శత్రువు మరియు మిత్రుడని దీనిని ఎలా కావాలంటే అలా వాడుకోవచ్చునని, మనసుని జయించాలంటే ప్రధానంగా ధ్యానం అద్భుతంగాఉపయోగపడుతుందని హైదరాబాద్ నుంచి వచ్చిన పి ఎం సి మాస్టర్స్ రాము, సేథ్ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం- ఆత్మజ్ఞానం కార్యక్రమంలో భాగంగా ఆదివారం జరిగిన సంపూర్ణ ఆధ్యాత్మిక ఎదుగుదల వర్క్ షాప్ లో వారు పాల్గొని అద్భుతమైన ఆత్మజ్ఞానాన్ని అందించారు మన మనసు ఎన్ని రకాలుగా ఉంటుందో ,వివరించి మనమందరము ఓపెన్ మైండ్ స్థాయికి ఎదగాలని అప్పుడే మనము ఆనంద స్థితికి చేరుకుంటామని దీనికి ధ్యానమే పరిష్కారం అని చెప్పారు. మనం ఎల్లప్పుడూ ప్రశాంతంగా ఉండాలని ప్రశాంతత అతిపెద్ద ఆస్తి అని, దీనిని సంపాదించాలంటే ధ్యానము, సజ్జన సాంగత్యం అవసరమని, ప్రశాంతతను పొందడమే సమృద్ధి అని, ఈ సమృద్ధి కోసం అందరము కృషి చేయాలని చెప్పారు. ఆధ్యాత్మిక సేవ చేయడం ద్వారా ఎలా ఎదుగుతారో, ఎలా కర్మలు ప్రక్షాళన జరుగుతాయో చక్కగా వివరించారు. పి ఎం సి సేవలను గూర్చి ,మరియు సంపూర్ణ ఆధ్యాత్మిక ఎదుగుదలకు చక్కటి సూత్రాలను గూర్చి అద్భుతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి చక్కటి జ్ఞాన ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాస్టర్స్ ని శాలువాతో సత్కరించారు. అన్నపూర్ణేశ్వరి భవన్, పత్రీజీ భవన్, లక్ష్మీనారాయణ భవన్ నిర్మాణ పనులను అందరి ఆశీస్సులతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు ద్యానులు పాల్గొన్నారు

# జగనన్న పాలనలో పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు



### ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

### జగనన్నకు అండగా నిలవాల్సిన తరుణం ఆసన్నమైంది

### అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మేకపాటి

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ప్రజాసంకల్ప పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి అయ్యాక ఇచ్చిన ప్రతి హామి, ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చి పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు తెచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, అలాంటి ముఖ్యమంత్రికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు విజయీభవయాత్రలో భాగంగా ఆదివారం ఏఎస్ పేట మండలంలోని అక్బరాబాద్, గుంపర్లపాడులలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అక్బరాబాద్ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధుల ద్వారా రూ. 17.50లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్లనిర్మాణాలను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు అనంతరం గ్రామంలో ముమ్మరంగా పర్యటించిన ఎమ్మెల్యే మేకపాటి ప్రజలను స్వయంగా కలిసి మాట్లాడారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా, గ్రామంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలియచేయాలంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ విజయీభవయాత్రను కొనసాగించారు అనంతరం ప్రచారరథంపై నుంచి విజయీభవయాత్ర కొనసాగించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో, ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రతి ఒక్కరికి అండగా నిలిచారన్నారు. అలాంటి ముఖ్యమంత్రిని మళ్లీ గెలిపించుకోవాల్సిన తరుణం ఆసన్నమైందని, ప్రజలంతా దానికి సిద్దంగా ఉండాలని పేర్కొన్నారు ప్రజాసంక్షేమానికి, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రానున్న కాలంలో సంక్షేమాభివృద్ధిని మరింతగా ప్రజలకు అందచేస్తారని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ఐదేళ్ల పాలనలో అక్బరాబాదు పంచాయతీ డిబిటి, నాన్ డిబిటి ద్వారా మొత్తం రూ. 6.87 కోట్ల సంక్షేమాభివృద్ధికి అందచేశారని తెలిపారు అలాగే గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ. 17.5 లక్షలు, ఎన్ఆర్ఈజీయస్ ద్వారా రూ. 25లక్షలు, జలకళ ద్వారా ఏడు బోర్ల ఏర్పాటుతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా దేవాలయ నిర్మాణానికి రూ. 10లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు అనంతరం గుంపర్లపాడులో సాగిన విజయీభవయాత్రలో ఎమ్మెల్యే మేకపాటి అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్ లతో పాటు గ్రామంలో ఇటీవల నిర్మించిన సైడ్ కాలువల నిర్మాణాలను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి లాంఛనంగా ప్రారంభోత్సవాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసంక్షేమానికి, అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అత్యధిక ప్రాధఆన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. గుంపర్లపాడు గ్రామాన్ని నాలుగేళ్లలో శాశ్వత అభివృద్ధి భవనాలు, ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసి అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని వివరించారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రెవెన్యూ వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలతో అక్బరాబాదు, గుంపర్లపాడు గ్రామాలలో 243 మంది రైతులకు లబ్ది చేకూరిందని వివరించారు. గుంపర్లపాడుకు రూ. 40 లక్షలు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అభివృద్ధి నిధులను అందచేశామని, సంక్షేమాభివృద్ధి కోసం రూ. 12.99 కోట్లు నిధులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేసినట్లు వివరింఛారు. స్వంతింటి కలను నిజం చేసేందుకు 110 మంది లబ్దిదారులకు రూ. 2.70 కోట్లు, స్వంతస్థలం కలిగిన 10 మందికి రూ. 10లక్షలు నిధులు అందచేయడం జరిగిందని పేర్కొన్నారు. వైఎస్సార్ జలకళ పథకం ద్వారా 17 బోర్లు మంజూరు చేశామని, వివరించారు. ఐదేళ్లు అవకాశమిస్తే ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసి పేదరికాన్ని తగ్గుముఖం పట్టించారని, అదే సంక్షేమ పాలన మళ్లీ కొనసాగితే ప్రజలందరూ ఆర్థిక స్థితిమంతులు అవుతారని, రాష్ట్రం అన్ని రంగాల్లో నెం. 1గా నిలుస్తుందని, ప్రజలంతా ముఖ్యమంత్రి జగనన్ను ఆశీర్వదించి ఆయన కోరుకున్న విధంగా 175కు 175 స్థానాల్లో విజయం సాధించేలా ఆశీర్వదించాలని కోరుతున్నామని పేర్కొన్నారు అలాగే ఈ సందర్భంగా అక్బరాబాదు మాజీసర్పంచ్ గురవారెడి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు అలాగే మండలంలోని గండువారిపలి చెరువు కు సోమశిల జలాలు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు ఈ మేరకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి స్పందిస్తూ ప్రతి ఎకరాకు నీరు అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి ఎం పి పి పద్మజా రెడ్డి జె సి ఎస్ మండలకన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి రాజవోలు సొసైటీ మాజీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష మండల వైఎస్సార్ సీపీ నాయకులు అంబవరపు కోటిరెడ్డి షేక్ జిలాని షేక్ రియాజ్ అహ్మద్ సూర శ్రీనివాసులు రెడ్డి భాస్కర్ రెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి సర్పంచ్ లు వెంకు రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి నారాయణను కలిసిన బీసీ సమన్వయకమిటీ నేతలు

### - బీసీలకు అండగా ఉంటామని

### భరోసా ఇచ్చిన మాజీ మంత్రి డాక్టర్ నారాయణ.



**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరులో మాజీ మంత్రి, నగర నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ పొంగూరు నారాయణను ఆదివారం బీసీ సమన్వయకమిటీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారాయణకు బీసీ సమన్వయకమిటీ నేతలు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. రానున్న ఎన్నికల్లో బీసీ సమన్వయకమిటీ తరపున నారాయణకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. పలు అంశాలపై చర్చించారు. బీసీలకు రాజకీయపరంగా జరుగుతున్న అన్యాయంపై మాట్లాడారు. బీసీలకు అండగా టీడీపీ ప్రభుత్వం ఉంటుందని నారాయణ భరోసా ఇచ్చారు. బీసీ సమన్వయకమిటీ నేతలకు నారాయణ దిశానిర్దేశం చేశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి, మత్స్యకార, ముదిరాజ్, శాలివాహన, గౌడ, యాదవ్, ఆచారి, విశ్వబ్రాహ్మణ, రజక, నాయీబ్రాహ్మణ, మైనార్టీ, బొందిలిసంఘం, పూసలసంఘం నేతలు బెల్లంకొండ చిన్నయ్య, ఒంటూరు సంతప్, బొమ్మి నాగకిషోర్, కొమ్మరి వేణుగోపాల్, సోమా గోపాల్, పీఎల్ రావు, డాక్టర్ నాశిం భాస్కర్‌గౌడ్, మణ్యం రాము, తాళ్లూరు రాము, పెళ్లూరు శ్రీనివాసులు, నన్నేసాహెబ్, నరసింహం, జ్ఞానేంద్ర, ఆరంబాకం చంద్రశేఖర్, పోలిశెట్టిలతో పాటు సుమారు 100 మంది నేతలు పాల్గొన్నారు.

### శ్రీ మూలస్థానేశ్వర స్వామిదేవస్థానంలో

### సూర్య భగవానునికి అభిషేకములు.



**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానం మూలాపేట నందు ఆదివారం శ్రీ సూర్య భగవానునికి విశేష అభిషేకములు జరిగినవి. శ్రీ గురుకృప కళాక్షేత్రం , శ్రీ సురబి గాయత్రి భక్త మండలి వారిచే 40 మంది విద్యార్థులచె శ్రీ సూర్య నమస్కార కార్యక్రమములు నిర్వహించడమైనది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సూర్య భగవాన్ కి, సూర్య నమస్కారాలు చేశారు.

# అక్రమాలు చేసారని నిరూపిస్తే రాజీనామా కి సిద్ధం



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**ఎంపిపి ముసుగులో ఇసుక కి డప్పింగ్ చేసుకొని చెన్నై కి లారీలో తరలించి ఇసుక మాఫియా చేస్తున్నారని సోషల్ మీడియా లో రావడంపై మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని నెలబల్లి గ్రామంలోని తమ నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండంలోని పుల్లూరు కలవకూరు స్వర్ణముఖి ఏరు నందు ఎంతో మంది ఇసుకను తరలించి అక్రమాలకు పాల్పడ్డారని వారు తెలిపారు. పుల్లూరు సచివాలయం పరిధిలోని చింతపూడి గ్రామం నందు గ్రామీణ అభివృద్ధి పనిలో భాగంగా సిసి రోడ్డులు వేస్తుండగా ఇసుక అవసరమైతే సంబంధిత అధికారుల దగ్గర అనుమతి తీసుకొని ఇసుక తరలిస్తుంటే ఆది చూసి ఓర్వలేక కొంతమంది నాయకులు సోషల్ మీడియా వేదికగా వాట్సాప్ గ్రూపులో తప్పుడు రాతలు పెడుతున్నారని వారు మండిపడ్డారు. మండల ఎంపిపి పదవి చేపట్టి 2 సంవత్సరాలు గడిచిన మండలంలో ఎక్కడ ఇసుక గ్రావెల్ అక్రమాలు చేపట్టలేదని వారు తెలిపారు. మండలంలో ఎక్కడైనా ఇసుక గ్రావెల్ మాఫియా చేసిఉన్నట్లు నిరూపిస్తే నా ఎంపిపి పదివికి రాజీనామా చేసేదానికైన సిద్ధంగా ఉన్నానని వారు సవాళ్లు విసిరారు. గ్రామీణ అభివృధి చేసే వారికి సహకరించాలే గాని ఇలా తప్పుడు వార్తలు పెట్టి ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని వారు మండిపడ్డారు. పోలీస్ శాఖ అధికారులు కూడ తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇలాంటి తప్పుడు వార్తలు మరోసారి వస్తే ఊరుకోనేది లేదని వారు తెలిపారు.

### జనసేన రాష్ట్ర మీడియా ప్రతినిధి అజయ్ కుమార్ ను కలిసిన ఉదయగిరి జనసేన అధ్యక్షులు ఓబయ్య నాయుడు



**మేజర్ న్యూస్ కలిగిరి** కలిగిరి మండల కేంద్రమైన కలిగిరి పంచాయతీలోని కలిగిరి జనసేన పార్టీ ఉదయగిరి నియోజకవర్గ అధ్యక్షులు నీలం ఓబయ్య నాయుడు ఉదయగిరి ఉదయగిరి నియోజకవర్గం లోని గంగుల వాది చెర్లోపల్లి కలిసిన రాష్ట్ర మీడియా ప్రతినిధి అజయ్ కుమార్ ని కలిశారు ఆయన మీడియాతో మాట్లాడుతూ కలిగిరి మండలంలోని నీలి ఓబయ్య నాయుడు అధ్యక్షతన కలిగిరి మండలంలోని జనసేన నాయకులకు ఇలాంటి విషయాల్లో మేము ఎల్లవేళలా తోడు ఉంటామని హామీ ఇచ్చారు 2024లో జనసేన టిడిపి ఐక్యంతో ఉదయ నియోజవర్గంలోని టిడిపి నాయకులు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు మీకు ఇలాంటి సమస్యలున్న మన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తో మీకు సమస్యలు చెప్పుకొని ఉదయగిరి నియోజకవర్గం మీకు కేటాయించిన పదవుల్లో మీరు ఉంటారని మీకు అన్నివేళలా తోడై ఉంటానని ఇలాంటి సమస్యలు ఉన్న టిడిపి జనసేన ఓటమి పదవులు మండలంలోని అందరు కలిసిమెలిసిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కోసూరి సురేష్ ఈర్నాల కృష్ణవంశీ కొండపల్లి ప్రసాదు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భూపరిహారం అందడంపై వి.పి.ఆర్‌కి ధన్యవాదాలు తెలిపిన కొమ్మరపూడి రైతులు







**నెల్లూరు,మేజర్‌న్యూస్:** రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ని ఆదివారం నెల్లూరులోని ఆయన నివాసంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం కొమ్మరపూడి గ్రామానికి చెందిన పలువురు పేద రైతులు కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. జగనన్న కాలనీకి సంబంధించి భూసేకరణ పరిహారం బకాయిలపై పలువురు రైతులు గతంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. కొందరు రైతులకు పరిహారం వచ్చిందని, మరో 62 మంది రైతుల భూములకు పరిహారం ఇంకా జమ కాలేదని ఆయన దృష్టికి తెచ్చారు. దాంతో స్పందించిన ఆయన.. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పేద రైతులకు పరిహారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట మేరకు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ఆయన.. 62 మంది రైతుల భూములకు సంబంధించి రూ.7.70 కోట్లు వారి వారి ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా తమ సమస్యపై స్పందించి పరిష్కరించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆదివారం తన నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. మమ్మల్ని ఆదుకున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి రుణపడి ఉంటామని అన్నారు.

# కావ్యాను "దువ్వా'తో ఆశీర్వదించిన సయ్యద్ బాషా.

**కావలి మేజర్ న్యూస్:** నెల్లూరు జిల్లా కసుమూరు లో మస్తాన్ బాబా దర్గా లో పనిచేస్తున్న సయ్యద్ బాషా కావ్య కృష్ణారెడ్డి మీద అభిమానంతో కావలి ముసునూరు గ్రామం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన గృహానికి వచ్చి దువ్వాతో కృష్ణారెడ్డిని ఆశీర్వదించి రాబోవు ఎన్నికల్లో కావలి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తారని ఆశీర్వదించడం జరిగింది. అనంతరం కొద్దిసేపు భాష మాట్లాడరు. భాష గతంలో మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాదయ్య పీ.ఏగా పనిచేశారు. మరియు ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షునిగా కూడా బాధ్యతలు చేపట్టి జిల్లాలో బడుగు ,బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసినట్లు కూడా సమాచారం.ఈ కార్యక్రమంలో బూచి ప్రభాకర్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలు సిద్దం కావాలి- మేరుగ మురళీధర్

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్**గూడూరు నియోజకవర్గ సిద్ధం సన్నాహక సమావేశానికి రూరల్ మండల పరిధిలోని గ్రామాలనుంచి పెద్ద కార్యకర్తలు నాయకులు తరలి వచ్చారు. ఆదివారం మద్యాహ్నం మండల పరిధిలోని నెల్లటూరు వద్ద సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో గూడూర నియోజక వర్గం వైసిపి ఇంచార్జీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులు తో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాకు ఈ అవకాశం ఇచ్చారని హిమాలయాలు లాంటి కాంగ్రెస్ పార్టీని ఎదురించి నిలిచిన జగన్మోహన్ రెడ్డి వ్యక్తిత్వం నచ్చి నేను జగన్మోహన్ రెడ్డి వెంట నడిచాఅన్నారు. గూడూరు నియోజక వర్గంలో గతం లో వైసిపి తరపున గెలిచిన వ్యక్తి పారాణి ఆరక ముందే పార్టీ మారాడని ఇలాంటి సమయంలో జగన్మోహన్ రెడ్డీ నమ్మకమైన వ్యక్తి గా నాకు ఇంఛార్జి గా అవకాశం ఇచ్చారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి కోసం తన పదవికి రాజీనామా చేశాడన్న కారణంగా 2019 లో గూడూరు అభ్యర్థిగా అవకాశం ఇచ్చారని కానీ ఆ నమ్మకాన్ని ప్రజల మనసులను ఆయన గేకుచుకో లేక పోయారని ప్రస్తుత ఎమ్మెల్యేపై పరోక్షంగా విమర్శించారు, వైసిపి తరపున 2019 లో నాకు అవకాశం తృటిలో చేజారినా నేను గతం లో పార్టీ కోసం పడిన కష్టం ఎక్కడికీ పోలేదపి నమ్మకంతో ఉన్నందుకు అధిష్టానం తనకు అవకాశం కల్పించందన్నారు. రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పోనకా దేవసేనమ్మ మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రం లో ప్రజలందరికీ ఆరోగ్యం, విద్య, వ్యవసాయం ఇలా అన్ని రకాలుగా సంక్షేమం గా వుండాలని ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పేద కుటుంబాల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని,తెలిపారు. ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ గెలిపించాలని, గూడూరు నియోజక వర్గంలో మేరిగ మురళీధర్‌ని అత్యధిక మెజారిటీతో



గెలిపించుకోవాలని కోరారు. వైసిపి సీనియర్ నాయకులు చేవూరు విజయ్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలను నమ్ముకుని వారికి ఎప్పటికైన తగిన అవకాశం వస్తుందని అందుకు నిదర్శనం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేరుగ మురలీధర్ అన్నారు. సిఇసి సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురం లోని రాప్తాడు లో జరుగుతున్న సభ చూశానని ఆ సభ జన సంద్రం తలపిస్తోందని, రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మళ్ళీ అందలన్నా అవ్వా తాతలు పెన్షన్ మూడు వేలు ఇంటికి వచ్చి ఇవ్వాలన్నా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ గెలిపించుకోవాలన్నారు. గూడూరు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కోడూరు కల్పలత మాట్లాడుతూ గూడూరు నియోజక వర్గంలో జరుగుతున్న ఎన్నికలు వైసిపిలో గెలిచి పార్టీకి వెన్నుపోటు పొడిచి పార్టీ మారాడని అలాంటి వ్యక్తికి గుణపాఠం చెప్పాలన్నారు. ప్రజలు మోసపోవద్దు అని సంక్షేమ పథకాలను ప్రజలు అందుకుని సంతోషంగా ఉన్నారని ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమవారం19 ఫిబ్రవరి 2024తారకరత్న కి నివాళులర్పించిన కావ్య కృష్ణారెడ్డి.



**కావలిమేజర్‌న్యూస్:** కావలి పట్టణములు ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం కీర్తిశేషులు నందమూరి తారకరత్న ప్రథమ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తారకరత్నకు ఘనంగా నివాళులర్పించారు. మొదటగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, యువగళ౦ పాదయాత్రలో నారా లోకేష్ వెంట నడిచి ఆయన సిద్ధాంతాలను, ఆలోచనలు ప్రజల్లోకి తీసుకెళ్లే క్రమంలో అకాల మరణం చెందడం చాలా బాధాకరమని అన్నారు. తెలుగుదేశం పార్టీని అధికారంలో తీసుకురావడానికి ఆయన నడుం బిగించి కష్టపడ్డారని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు ప్రధాన కార్యదర్శి జ్యోతిరావు టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైసీపీలో నుంచి టీడీపీలోకి చేరికలు.



**కావలి మేజర్ న్యూస్:**కావలి రూరల్ మండలంచెంచు గానిపాలెం గ్రామంలో వైసీపీ నాయకులు నాసిన జ్రలావు ,పోసిన శ్రీనివాసులు, జ్యోతి బాబురావు, జ్యోతి వేణుల ఆధ్వర్యంలో మంగళవారం పెద్ద సంఖ్యలో యువకులు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కావలి కృష్ణారెడ్డి వారిని తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని, తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చేందుకు ప్రతి యువకుడు పార్టీకి సైనికుడిలా పనిచేయాలని వారి సేవలు ఎన్నటికీ మర్చిపోమని తెలిపారు.

## జనసేన కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభించిన అతిరథ మహారధులు.



**కావలి మేజర్ న్యూస్** :కావలి పట్టణంలో ఆదివారం జనసేన కావలి ఇంచార్జ్ అలహరి సుధాకర్ ఆధ్వర్యంలో జనసేన కార్యాలయాన్ని రాష్ట్ర మరియు జిల్లా నాయకులతో కలిసి అట్టహాసంగా ప్రారంభించారు. మొదటగా జండా చెట్టు దగ్గర నుంచి ర్యాలీగా బయలుదేరి కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అనంతరు రాష్ట్ర, మరియు జిల్లా నాయకులతో కలిసి పూజా కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం సమావేశంలో మాట్లాడారు. నాయకులు మాట్లాడుతూ, రాబోయే 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ కి ఒక అవకాశం ఇవ్వాలని అవినీతి రహిత పాలన అందించేందుకు మా నాయకుడు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.